స్థావరం పేరు: మర్కాజ్ అబ్బాస్
ప్రాంతం: కోట్లి, పీవోకే
అంతర్జాతీయ సరిహద్దుకు దూరం: 35 కిలోమీటర్లు
ఎవరిది: జైషే మహమ్మద్ బాంబర్ క్యాంప్

స్థావరం పేరు: మర్కాజ్ అహ్లే హదిత్
ప్రాంతం: బర్నాల, పీవోకే
అంతర్జాతీయ సరిహద్దుకు దూరం: 10 కిలోమీటర్లు
ఎవరిది: లష్కరే తాయిబా ఆయుధాల క్యాంప్

స్థావరం పేరు: షవాయ్ నల్లాహ్
ప్రాంతం: ముజఫరాబాద్, పీవోకే
అంతర్జాతీయ సరిహద్దుకు దూరం: 30 కిలోమీటర్లు
ఎవరిది: లష్కరే తోయిబా ట్రైనింగ్ క్యాంప్

స్థావరం పేరు: సైద్నా బిలాల్
ప్రాంతం: ముజఫరాబాద్, పీవోకే
అంతర్జాతీయ సరిహద్దుకు దూరం: 30 కిలోమీటర్లు
ఎవరిది: జైషే మహమ్మద్ రవాణా క్యాంప్

- **కోట్లి**

స్థావరం పేరు: మస్కర్ రహీల్ షహీద్
ప్రాంతం: కోట్లి, పీవోకే
అంతర్జాతీయ సరిహద్దుకు దూరం: 35 కిలోమీటర్లు
ఎవరిది: హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరం

- **బహవల్‌పూర్**

స్థావరం పేరు: మర్కజ్ సుబాన్, **ప్రాంతం:** బహవల్‌పూర్, పాకిస్థాన్
అంతర్జాతీయ సరిహద్దుకు దూరం: 100 కిలోమీటర్లు , **ఎవరిది:** జైషే మహమ్మద్ ప్రధాన కార్యాలయం

- **సర్జల్**



స్థావరం పేరు: తెహ్రా కలాన్
ప్రాంతం: సర్జల్, పాకిస్థాన్
అంతర్జాతీయ సరిహద్దుకు దూరం: 8 కిలోమీటర్లు
ఎవరిది: జైషే మహమ్మద్ రవాణా క్యాంప్

- **మెహ్‌మూనా జోయా**

స్థావరం పేరు: మెహ్‌మూనా జోయా
ప్రాంతం: సియాల్‌కోట్, పాకిస్థాన్
అంతర్జాతీయ సరిహద్దుకు దూరం: 15 కిలోమీటర్లు
ఎవరిది: హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరం

- **మురిద్కే**

స్థావరం పేరు: మర్కాజ్ తాయిబా
ప్రాంతం: మురిద్కే, పాకిస్థాన్
అంతర్జాతీయ సరిహద్దుకు దూరం: 30 కిలోమీటర్లు
ఎవరిది: లష్కరే తాయిబా క్యాంపు కార్యాలయం

52 శాటిలైట్లతో అంతరిక్షంలో నిఘా

- **వచ్చే ఐదేండ్లలో ప్రయోగిస్తాం**
- **'ఇన్-స్పేస్' చీఫ్ గోయెంకా**

న్యూఢిల్లీ, మే 7: అంతరిక్ష ఆధారిత నిఘా సామర్థ్యాల్ని పెంచుకునేందుకు భారత్.. రోదసిలో 52 నిఘా శాటిలైట్ల సమూహాన్ని వచ్చే ఐదేండ్లలో ఏర్పాటుచేయబోతున్నట్టు 'ఇన్-స్పేస్' చైర్మెన్ పవన్‌కుమార్ గోయెంకా ప్రకటించారు. సగం ఉపగ్రహాలను ప్రైవేట్ రంగం నుంచి తీసుకుంటామని, మిగతావి ఇస్రో నుంచి వస్తాయని ఆయన ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పేర్కొన్నారు.

ఆ ఉగ్ర స్థావరాలే ఎందుకంటే...

ఉగ్ర కార్యకలాపాలు ఇక్కడి నుంచే ఎక్కువ.. అనేక దాడులతో లింకులు

ఇంటెలిజెన్స్ సమాచారంతో కచ్చితమైన దాడులు జరిపిన భారత్

ఢిల్లీ, మే 7: పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు చేసిన దుశ్చర్యకు ప్రతీకారం కోసం ఎదురుచూస్తున్న భారత్.. పీవోకే, పాక్‌లోని 9 ఉగ్రవాద క్యాంపులను లక్ష్యంగా చేసుకొని మిస్సైళ్లతో విరుచుకుపడింది. బుధవారం తెల్లవారుజామున కచ్చితత్వంతో ఉగ్ర స్థావరాలపై మిస్సైళ్ల వర్షం కురిపించింది. ఆపరేషన్ సిందూర్ పేరిట చేపట్టిన ఈ ఆపరేషన్‌లో పాక్‌లోని మూడు ప్రధాన ఉగ్రవాద సంస్థలు జైషే మహ్మద్, లష్కరే తాయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌లకు చెందిన 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. అయితే, ఈ లక్ష్యాలను భారత ఆర్మీ ఎంచుకోవడం వెనుక ముఖ్యమైన కారణాలు ఉన్నట్టు తెలుస్తున్నది.

జైషే ప్రధాన కార్యాలయం నేలమట్టం..

భారత దళాలు లక్ష్యంగా చేసుకున్న వాటిలో జహవల్‌పూర్‌లోని జైషే ప్రధాన కార్యాలయం ఒకటి. ఇది అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ పట్టణం జైషే కార్యకపాపాలకు ప్రధాన కేంద్రంగా పేర్కొంటారు. 2019లో పుల్వామా దాడి జరిగినప్పటి నుంచి ఇది భారత్‌కు లక్ష్యంగా మారింది. జైషే ప్రధాన కార్యాలయంగా చెప్పుకొనే 'సుబాన్'లోనే పుల్వామా దాడికి వ్యూహరచన జరిగినట్టు సమాచారం. జైషే క్యాడర్‌కు ఇక్కడే శిక్షణ ఇస్తారని తెలుస్తున్నది. భారత్ ధ్వంసం చేసిన మరో స్థావరం మురిద్కే.. భారత్-పాక్ సరిహద్దుకు

30 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. ఇది లష్కరే తాయిబా ఉగ్ర స్థావరం. 26/11 ముంబై దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు ఈ స్థావరంలోనే తలదాచుకున్నట్టు తెలుస్తున్నది. పీవోకేలోని పలు ఉగ్ర స్థావరాలను కూడా భారత్ నేలమట్టం చేసింది. పీవోకేలోని తంగ్ధర్ సెక్టార్ పరిధిలో ఉన్న లష్కరే తాయిబా ఉగ్ర క్యాంపు సవాయిపై భారత్ దాడులు చేసింది. మన దేశంలో జరిగిన పలు దాడులకు ఈ ఉగ్ర స్థావరంతో సంబంధం ఉన్నది. 2024 అక్టోబర్ 20న జరిగిన సోన్‌మార్గ్, 2024 అక్టోబర్ 24 నాటి గుల్‌మార్గ్ ఎటాక్, తాజాగా జరిగిన పహల్గాం ఉగ్రదాడితోనూ ఈ క్యాంప్‌కు లింకులున్నాయి. పూంచ్- రాజౌరీ పరిధి ఎల్‌వోసీ నుంచి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుల్పూర్ ఉగ్ర స్థావరాన్ని కూడా భారత దళాలు ధ్వంసం చేశాయి. పూంచ్‌లో పరిధిలో 2023 ఏప్రిల్‌లో సైనికులపై జరిగిన దాడితో పాటు, 2024 జూన్‌లో హిందూ యాత్రికులపై జరిగిన దాడితో ఈ ఉగ్ర స్థావరానికి లింకులు ఉన్నట్టు ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం.

ఇంటెలిజెన్స్ పటిష్ఠ నిఘా...

ఎక్స్‌టర్నల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ, రిసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (రా) విభాగాలు పూర్తిస్థాయిలో ఈ 9 ఉగ్ర స్థావరాలపై ప్రత్యేకంగా పటిష్ఠ నిఘా పెట్టి, వాటిని దాడులకు ఎంచుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇంటెలిజెన్స్ ఇచ్చిన పక్కా సమాచారంతో భారత మిలటరీ వ్యూహాలు రచించి, లష్కరేకు చెందిన 3, జైషేకు చెందిన 4, హిజ్బుల్‌కు చెందిన 2 ఉగ్రస్థావరాలపై దాడులు చేసినట్టు తెలుస్తున్నది.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.
ఇ-టెండర్ ప్రకటన నెం. 01/DRM/Mech/NED/OT/25-26
తేది: 06-05-2025 PUB/0529
దిగువ తెలిపిన పని కొరకు దిగువ సంతకందారు ఓపెన్ ఇ-టెండర్లు కోరుతున్నారు.
క్ర.సం.: 01, **టెండర్ నెం. T-07-Linen distr./AC coach/4 Tr/OT/24-27, పని పేరు:** ఒక సంవత్సరం కాలానికి ట్రెయిన్ నెం. 12715/16, 17611/12, 17614/13 మరియు 17630/29 యొక్క ఎయిర్ కండిషనింగ్ కోచ్‌ల కొరకు లినెన్ డిస్ట్రిబ్యూషన్ పని అవుట్‌సోర్సింగ్ (రెండు ప్యాకెట్ల విధానం). **సుమారు పని విలువ:** రూ.4,63,74,953.82 (GST @18%తో సహా). **బయానా:** రూ. 3,81,900/-, **టెండర్ ఫారం ధర:** లేదు (FA &CAO/SC's Lr.No. A/GST/Clarifications/2019, తేది: 06-04-2020 ప్రకారం).
పై సదరు టెండర్ 27-05-2025న 15.00 గం.కు ముగించబడును.
ఇతర వివరాలు మరియు ఇ-టెండర్ దాఖలుకు వెబ్‌సైట్ **www.ireps.gov.in** పై టెండర్ డాక్యుమెంట్‌ను చూడండి.
సీనియర్ డివిజినల్ మెకానికల్ ఇంజినీర్, నాందేడ్
A0659
తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

tifr TATA INSTITUTE OF FUNDAMENTAL RESEARCH, HYD
(A Deemed to be University)
36/P, Gopanpally Village, Serilingampally Mandal, Ranga Reddy District, Hyderabad, Telangana-500 046
Advertisement No. 2025/01
Applications are invited for Admission to TIFR, Hyderabad under the Subject Boards of Physics & Chemistry
Ph.D. & Integrated M.Sc.-Ph.D. Programmes
Starting from August 2025
For application procedure & to apply online, please visit
https://gsadmissions.tifrh.res.in
or write to Academic Coordinator Email: gsadmissions@tifrh.res.in
The last date for submitting online applications is 25 May, 2025

సంయమనం పాటించండి

- **భారత్, పాకిస్థాన్‌కు ప్రపంచ దేశాల సూచన**
- **ఇరు దేశాల వైరం త్వరగా ముగియాలని ఆశాభావం**

వాషింగ్టన్/ మాస్కో: పాక్ ఆక్రమిత కశ్మీర్, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై బుధవారం తెల్లవారుజామున భారత్ చేసిన దాడులపై ప్రపంచ దేశాలు స్పందించాయి. భారత్-పాక్ సంయమనం పాటించాలని, వైరాన్ని వెంటనే ముగించుకోవాలని సూచించాయి. భారత్-పాక్ సైనిక ఘర్షణను ప్రపంచం భరించలేదని ఐరాస సెక్రటరీ జనరల్ గుటెరస్ వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య వైరం వెంటనే ముగియాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. దౌత్య మార్గాల ద్వారా భేదాలను పరిష్కరించుకోవాలని రష్యా సూచించింది. ఇరు దేశాల మధ్య చర్చలకు సహకరిస్తామని యూకే తెలిపింది. యూఏఈ కూడా భారత్-పాక్ మధ్య చర్చలు జరగాలని కోరింది. ఇరు దేశాలు చర్చల ద్వారా నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు తాము సిద్ధమని చైనా విదేశాంగ శాఖ తెలిపింది. ఖతార్, జపాన్ కూడా ఉద్రిక్తతలు తగ్గాలని కోరుకున్నాయి.

త్రివిధ దళాలు సంయుక్తంగా

1971 తరువాత ఇదే మొదటిసారి

న్యూఢిల్లీ, మే 7: భారత త్రివిధ దళాలు సమన్వయంతో ఏకకాలంలో పాకిస్థాన్‌పై విరుచుకుపడ్డాయి. దాదాపు 54 సంవత్సరాల తరువాత త్రివిధ దళాలు కలిసి శత్రు స్థావరాలపై దాడి చేయడం ఇదే మొదటిసారి. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ ప్రతీకార దాడిలో భారత సైన్యం, నౌకాదళం, వైమానిక దళం కలిసి పనిచేశాయి. ఇంతకుముందు 1971లో జరిగిన భారత్-పాక్ యుద్ధంలో త్రివిధ దళాలు ఇదే విధంగా సమన్వయంతో దాడులు చేశాయి. ఆ తరువాత సీమాంతర ఉగ్రవాదాన్ని నిర్వీర్యం చేయాలన్న భారత దృఢ సంకల్పాన్ని చాటుతూ మరోమారు త్రివిధ దళాలు కలిసి బరిలోకి దిగాయి. ఈ దాడుల్లో మూడు దళాలు తమకు నిర్దేశించిన పాత్రను ఎటువంటి లోపాలు లేకుండా పోషించాయి.

వైమానిక దళం

- ఆపరేషన్ సిందూర్‌లో వైమానిక దళం రాఫెల్ జెట్ విమానాల సాయంతో దాడులకు నేతృత్వం వహించింది. భారత గగనతలం నుంచే పాక్ భూభాగంపైకి స్కాల్ప్ దీర్ఘశ్రేణి క్షిపణులను, హ్యామర్ బాంబులను ప్రయోగించింది.
- మిరాజ్-2000, సుఖోయ్-30ఎంకేఐ యుద్ధ విమానాలు తోడు నిలవగా, పాక్ గగనతలంలోకి వెళ్లకుండానే దాడులు చేసింది.
- పాక్ నుంచి ఎదురయ్యే ప్రతీకార దాడులను తిప్పికొట్టడానికి భారీ ఎత్తున వైమానిక విన్యాసాలు ప్రదర్శిస్తూ, గగనతలంలో గస్తీ నిర్వహించాయి.

భారత సైన్యం

- నియంత్రణ రేఖ వెంట సమన్వయంతో కూడిన నిఘా సమాచారాన్ని సేకరించింది.
- ఫార్వర్డ్ లాంచ్‌పాడ్‌ల నుంచి కామికేజ్ డ్రోన్‌ల సాయంతో ఫిరంగి దాడులు చేసింది.
- భారత వైమానిక దాడుల అనంతరం కుప్వారా, పూంచ్, రాజౌరీ, బారాముల్లా ప్రాంతాలలో పాక్ నుంచి మొదలైన ప్రతీకార దాడులను తిప్పికొట్టింది.

నౌకాదళం

- లాజిస్టికల్, ఐఎస్ఆర్ (ఇంటెలిజెన్స్, నిఘా, గూఢచర్య పర్యవేక్షణ) రూపంలో మద్దతునిచ్చింది.
- భారత భూభాగం నుంచి డ్రోన్‌లను ప్రయోగించడంలో భాగస్వామ్యమైంది.
- సముద్ర మార్గంలో పాక్ నుంచి ఎదురయ్యే ముప్పును పర్యవేక్షించేందుకు, తిప్పికొట్టేందుకు అరేబియన్ సముద్రంలో అప్రమత్తంగా ఉన్నది

పాకిస్థాన్ మూల్యం చెల్లించాల్సిందే

- **మహావీర చక్ర గ్రహీత సీవీ పార్కర్**
- **1971 యుద్ధంలో పాక్‌ను చావుదెబ్బ తీసిన స్క్వాడ్రన్ లీడర్**
- **అత్యున్నత సైనిక పురస్కారం పొందిన తొలి తెలుగు వీరుడు**

హైదరాబాద్, మే 7 (నమస్తే తెలంగాణ): పహల్గాం చర్యకు పాకిస్థాన్ మూల్యం చెల్లించాల్సిందేనని మహావీర చక్ర అవార్డు గ్రహీత, 1971నాటి యుద్ధ వీరుడు ఎయిర్ వైస్ మార్షల్ సిసిల్ వివియన్ పార్కర్ అన్నారు. సికింద్రాబాద్‌లోని వాయుపురిలో నివాసమున్న పార్కర్ వయస్సు ఇప్పుడు 93 ఏండ్లు. తాను పాక్షికంగా అంధుడనని, పాక్షికంగా బధిరుడనని చెప్పుకొనే పార్కర్ తన ఇంటి పనులతో నిత్యం బిజీగా ఉంటారు. కానీ సరిహద్దుల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలపై మాత్రం ఎప్పుడూ ఓ కన్నేసి ఉంచుతారు. తాజా పరిణామాలపై ఆయనను సంప్రదించినప్పుడు 'పహల్గాంకు పాకిస్థాన్ మూల్యం చెల్లించాల్సిందే'నని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ మూల్యం చెల్లించటం ప్రారంభించిందని చెప్పారు.

రెండు యుద్ధాలలో కీలక పాత్ర

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జీవించి ఉన్న మహావీరచక్ర అవార్డు గ్రహీత పార్కర్ ఒక్కరే.1965, 1971లో జరిగిన భారత్-పాక్ యుద్ధాలలో భాగస్వామిగా ఉన్నారు. పాకిస్థాన్‌తో 1971, డిసెంబర్‌లో యుద్ధం ప్రారంభం కాగానే వింగ్ కమాండర్‌గా ఉన్న పార్కర్‌కు హాకర్ హంటర్స్‌గా పేరొందిన 20వ స్క్వాడ్రన్ బాధ్యతలు అప్పగించారు. ఈ దళం పాక్ సైనిక శ్రేణులపై చేపట్టిన అనేక మిషన్లను విజయవంతంగా పూర్తిచేసింది.

చొరబడి దెబ్బతీసిన ధీరుడు

పాక్‌పై దాడి జరిపి తిరిగి వస్తున్న భారత యుద్ధ విమానాలపై సేబర్ విమానాలు దాడి చేశాయని, దీంతో పార్కర్ స్వయంగా ఒక సేబర్‌ను కూల్చివేశారని, మరో దానిని తీవ్రంగా ధ్వంసం చేశాడని ప్రభుత్వం ఆయనకిచ్చిన మహావీరచక్ర ప్రశంసా పత్రంలో పేర్కొంది. పాక్ వైమానిక దళానికి చెందిన మ్యురిడ్ వైమానిక స్థావరంపై దాడిచేసిన పార్కర్ దళం మరో ఐదు సేబర్ విమానాలను ధ్వంసం చేసిందని తెలిపింది. అటోక్ ఆయిల్ రిఫైనరీపై దాడి కూడా ఆయన నాయకత్వంలోనే జరిగింది. ఆయిల్ రిఫైనరీ విధ్వంసం దక్షిణాసియాలోనే అగ్ని ప్రమాదంగా పేరొందింది. ఈ పరాక్రమానికే ప్రభుత్వం ఆయనకు మహావీర చక్రను బహూకరించింది. ఆ తరువాత ఎయిర్‌వైస్ మార్షల్‌గా పదోన్నతి పొందిన పార్కర్ 1986లో పదవీ విరమణ పొందారు. పైలట్‌గా తన 35 ఏండ్ల సర్వీసులో ఆయన 22 రకాల యుద్ధ విమానాలను 3850 గంటలపాటు నడిపారు. పార్కర్ తన అనుభవాలను 'ఎయిర్‌లూమ్స్-ర్యాండమ్ రీకలెక్షన్స్ ఆఫ్ ఏన్ ఏన్షెంట్ ఏవియేటర్' అనే పుస్తకంలో పొందుపరిచారు. పాక్‌తో యుద్ధం ముగిసిన 47 సంవత్సరాల తరువాత 2018లో.. పాక్‌లోని మ్యురిడ్ ఎయిర్‌బేస్‌పై దాడి జరిపింది పార్కర్ నేతృత్వంలోని 20వ స్క్వాడ్రన్ అని మాజీ ఫైటర్ పైలట్ ఎయిర్ కామడోర్ ఎం కైసర్ టుఫెయిల్ (రిటైర్డ్) ధ్రువీకరించారు.